# న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

TGBIL/25/A0887

NYAYAMITHRA NEWS



న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది.. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబంధించిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు.. ..ఎడిటర్ డెస్క్ 94916 23567



| హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 98 | ఆదివారం 28 - 6 - 2026 | ఎడిటర్ : కందాడి మహేందర్ రెడ్డి | పేజీలు : 8 | వెల : రూ. 5/- |
|---|---|---|---|---|---|---|
| HYDERABAD | Volume : 01 | Issue No : 98 | Sunday, June, 28, 2026 | KANDADI MAHENDER REDDY | PAGES : 8 | RS : 5/- |




## అమెరికా ఐటీ దిగ్గజాలపై పన్ను వేస్తే ఊరుకోం

- అమెరికా టెక్నాలజీ కంపెనీలపై డీఎస్‌టీ విధించే దేశాలపై ట్రంప్ ఆగ్రహం
- ఆ దేశాల నుంచి దిగుమతి వస్తువులపై ప్రతికార సుంకాలు విధిస్తామని హెచ్చరిక

ఇంటర్నెట్ న్యూస్,జూన్27
అమెరికా టెక్నాలజీ సంస్థలను లక్ష్యంగా చేసుకుని డిజిటల్ సేవల పన్ను (డీఎస్‌టీ) విధించే దేశాలపై యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయా దేశాల నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే అన్ని రకాల వస్తువులపై 100 శాతం ప్రతికార సుంకాలను విధిస్తామని శుక్రవారం హెచ్చరించారు.



## మళ్లీ పెరిగిన పసిడి

- దేశీయంగా స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు
- హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ. 1,42,760

హైదరాబాద్,జూన్27,
గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు శనివారం ఉదయం మళ్లీ పుంజుకున్నాయి. దేశీయ మార్కెట్లలో కొనుగోళ్ల ఆసక్తి పెరగడంతో పసిడి, వెండి ధరల్లో స్వల్ప పెరుగుదల నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లోనూ ఇదే ఒరవడి కనిపిస్తోంది.దేశంలోని ఇతర ప్రధాన నగరాలతో పోలిస్తే, చెన్నైలో పసిడి ధరలు అత్యధికంగా ఉన్నాయి.

## రెండేళ్లలో 500 నగరాలకు
# భారత్ ట్యాక్సీ సేవలు

**గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన కేంద్రమంత్రి**

- రాబోయే రెండేళ్లలో దేశంలోని 500కు పైగా నగరాలకు సేవలు విస్తరించనున్నట్లు ప్రకటన
- ఈ జులై 31 లోపు ఏడు ప్రధాన నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభం కానున్నట్లు వెల్లడి
- డ్రైవర్లను భాగస్వాములుగా చేసే సహకార నమూనాతో ఈ ప్లాట్‌ఫామ్ పనిచేస్తుందన్న అమిత్ షా
- 'సహకారం ద్వారానే శ్రేయస్సు' అనే ప్రధాని మంత్రాన్ని సాకారం చేస్తున్నట్లు వ్యాఖ్య




న్యూఢిల్లీ,జూన్27,(
రవాణా రంగంలో సహకార స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో 'భారత్ ట్యాక్సీ' దేశవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించబోతోందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. రాబోయే రెండు సంవత్సరాల్లో దేశంలోని 500కు పైగా నగరాలు, పట్టణాల్లో ఈ సహకార మొబిలిటీ ప్లాట్‌ఫామ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నేడు గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా అమిత్ షా ఈ కీలక ప్రకటన చేశారు .గుజరాత్‌లోని అన్ని ప్రధాన నగరాల్లో టూ-వీలర్లు, ఆటో-రిక్షాలు, ఫోర్-వీలర్లు అనే మూడు విభాగాల్లోనూ భారత్ ట్యాక్సీ సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయని అమిత్ షా తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా సేవలు అందిస్తున్న ఈ ప్లాట్‌ఫామ్, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయి కార్యకలాపాలు మొదలుపెట్టిందని వివరించారు. ఈ సంస్థ జాతీయ విస్తరణలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు.విస్తరణ ప్రణాళికల గురించి వివరిస్తూ.. రాబోయే నెలల్లో దేశవ్యాప్తంగా భారత్ ట్యాక్సీ వేగంగా కార్యకలాపాలు ప్రారంభిస్తుందని ఆయన అన్నారు. "ఈ వేదిక నుంచి నేను స్పష్టంగా చెప్పాలను కుంటున్నాను. రాబోయే ఏడాదిన్నర నుంచి రెండేళ్లలోపు, మేము 500కు పైగా నగరాలకు చేరుకుంటాం. దేశంలో సేవలు అందని ప్రదేశ మంటూ ఉండదు" అని అమిత్ షా నొక్కి చెప్పారు. జులై 31వ తేదీలోగా నాగ్‌పూర్, పుణే, ముంబై, లక్నో, చండీగఢ్, జైపూర్, కోల్‌కతా వంటి ఏడు కీలక నగరాల్లో సేవలు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు.



## ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని
# అమలు చేస్తాం

- ఆర్టీసీ విలీనానికి సంబంధించిన విధివిధానాలు రూపొందించే కమిటీలో కార్మిక ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలి
- ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి, వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది
- కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రూపొందించాలి
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,జూన్27
ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్త వాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధా కరమన్నారు. ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో తాను, మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చీఫ్ సెక్రటరీ రామ కృష్ణారావు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ఆర్టీసీ యాజమాన్యం, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది ప్రతినిధులతో సుమారు 14 గంటల పాటు సుదీర్ఘంగా చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకు న్నామని పేర్కొన్నారు.మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయని నిర్ణయి ంచామన్న పొన్నం ప్రభాకర్ యాజమాన్యం పరిధిలోని 29 అంశాల పరిష్కారానికి ఇప్పటికే చర్యలు చేపట్టామన్నారు.11 శాతం పీఆర్సీ జూలై నెల జీతాల నుంచే అమల్లోకి వస్తుందన్నారు.

# వచ్చే ఏడాది భారత్‌కు ట్రంప్..

**భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం తుది దశలో ఉందని వెల్లడి**

న్యూఢిల్లీ,జూన్27
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది ఆరంభంలో భారత్‌లో పర్యటించే అవకాశం ఉందని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ-ట్రంప్‌ల మధ్య అద్భుతమైన అనుబంధం ఉందని గుర్తుచేశారు. ఇరు దేశాల సంబంధాలు మరింత బలోపేతం అవుతున్నాయని చెప్పారు.



# పాక్‌లో మళ్లీ భూకంపం..

**వెనెజువెలా భూకంప విలయంలో 920కి చేరిన మృతుల సంఖ్య**

ఇంటర్నెట్ న్యూస్,జూన్275
పాకిస్థాన్‌లో ఇవాళ మళ్లీ భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.4గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సీఎస్) వెల్లడించింది. గంటల వ్యవధిలోనే దేశంలో భూకంపం రావడం ఇది రెండోసారి. నిన్న సాయంత్రం కూడా 5.3 తీవ్రతతో భూమి కంపించింది. అయితే, ఈ రెండు ఘటనల్లోనూ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని సమాచారం.



## సంస్థాగత నిర్మాణమే
# లక్ష్యం..

- క్రిమినల్స్‌కు కులం అంటగట్టే సంస్కృతిని తీవ్రంగా ఖండించిన పవన్ కల్యాణ్
- యువతిపై అఘాయిత్యానికి పాల్పడిన సాయికృష్ణను వెనకేసుకురావడంపై మండిపాటు



అమరావతి,జూన్27
జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కులరాజకీయాలపై సంచలన వ్యాఖ్యలుచేశారు. నేరస్థులకు, క్రిమినల్స్‌కు కులం రంగు పులిమి రాజకీయ ప్రయోజనం పొందాలని చూసే సంస్కృతిని తీవ్రంగా ఖండించారు. "నిందితుడి తల్లి బాధను నేను అర్థం చేసుకోగలను. అది వేరు. కానీ, ఒక ప్రొఫెషనల్ క్రిమినల్‌లా ప్రవర్తించిన వ్యక్తికి ఎలా మద్దతిస్తారు?" అని ఆయన ప్రశ్నించారు.

## స్మార్ట్ కిచెన్స్ పేరుతో వారిని
# రోడ్డున పడేసే కుట్ర

- 85 వేల అక్కచెల్లెమ్మల జీవితాలతో చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారు: జగన్
- మధ్యాహ్న భోజనం వండుతున్న వారి జీవితాలతో చంద్రబాబు ఆడుకుంటున్నారన్న జగన్

అమరావతి,జూన్27
గవర్నమెంటు స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండుతున్న దాదాపు 85 వేల మంది అక్కచెల్లెమ్మల జీవితాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. దాదాపు 20 ఏళ్లకు పైబడి పనిచేస్తున్నవారు, వీరిలో చాలామంది ఉన్నారని... ఇప్పుడు, స్మార్ట్ కిచెన్స్ పేరుతో తన పార్టీవారి పొట్టలు నింపుతూ, అక్కచెల్లెమ్మలను మాత్రం రోడ్డున పడేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగా



ఇప్పుడు వారికి ఇవ్వాల్సిన జీతాలు గత రెండు నెలలుగా బకాయిపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.వేయి ఉండే జీతాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 3 వేల వరకు పెంచామని జగన్ తెలిపారు.

## 'నాకు ఏం జరిగినా
# రేవంత్ రెడ్డిదే బాధ్యత'

- సెక్యూరిటీ తొలగింపుపై ఆర్ఎస్ ప్రవీణ్ ఆగ్రహం
- ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణ
- ముందస్తు సమాచారం లేకుండానే భద్రత తొలగించారని విమర్శ
- ప్రజల కోసమే పోరాటం చేస్తున్నానన్న ప్రవీణ్ కుమార్
- భద్రత తొలగించినా వెనక్కి తగ్గబోనని స్పష్టీకరణ



హైదరాబాద్,జూన్27
ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వం తన సెక్యూరిటీని తొలగించిందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. భవిష్యత్తులో తనకు ఏదైనా హాని జరిగితే దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే పూర్తి బాధ్యత అని సంచలన వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ప్రవీణ్ ఆరోపించారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తున్నందుకే అధికార పార్టీ తనను లక్ష్యంగా చేసుకుందని అన్నారు. విపక్ష నేతగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ందుకే వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఒక మాజీ ఉన్నతాధి కారిగా, ప్రజానేతగా ఉన్న తనకు రక్షణ లేకుండా చేయడం వెనుక ఉద్దేశం ఏంటని ప్రశ్నించారు.తాను చేసే ప్రతి పోరాటం ప్రజల కోసమేనని, అందులో ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని ప్రవీణ్ కుమార్ చెప్పారు.



## ఛత్రపతి సాహు మహారాజ్ స్ఫూర్తి తో

# బీసీలు పాలన వైపు అడుగులు వేయాలి

### బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్

ఛత్రపతి సాహు మహారాజ్ మరాఠాల భోంస్లే రాజవంశానికి చెందిన ఒక యాదవ్ రాజు. ఆయనని ఛత్రపతి రాజర్షి సాహూ, రాజర్షి సాహూ మహారాజ్, కొల్హాపూర్ సాహూ అని కూడా పిలుస్తారు. ఆయన భారత రాచరిక రాష్ట్రమైన కొల్హాపూర్ మొదటి మహారాజు సాహు మహారాజ్ పట్టాభిషేకం 1894 ఏప్రిల్ 2న జరిగింది.ఆ రోజు ఆయన కొల్హాపూర్ సంస్థానానికి రాజుగా అధికారికంగా పట్టాభిషేకంపొందారు. 06-05-1922వరకు దాదాపు 28 సంవత్స రాలు కొల్హాపూర్ సంస్థానాన్ని సామాజిక న్యాయమే లక్ష్యంగా పరిపా లించారు. సామజికఅసమానతలను చూస్తూపెరి గినఛత్రపతి సాహు మహారాజ్ సమానత్వాన్ని నెలకొల్పాలని సంక ల్పించి .సామజిక న్యాయం,సమానత్వం, విద్యా అభివృద్ధికోసం నిరంతరం కృషి చేశారు. వెనక బడిన వర్గాల అభ్యున్నతి కోసం స్త్రీ విద్య కోసం అంటరాని తనం, అమానుషం, పీడన, దోపిడీ, వివక్ష నిర్మూలన కోసం ఆయన పాలన లో తీసుకున్న సంస్కరణలు యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచాయి.26-07- 1902 లో కొల్హాపూర్ సంస్థానం లో బ్రాహ్మణేత రులైన, బీసీ,ఎస్సి ఇతర వెనక బడిన వర్గాల ప్రజలకు విద్యా, ఉద్యో గాలలో 50శాతం రిజర్వేషన్లను కల్పిస్తు ఉత్తర్వులను జారీచేయడం తోపాటు గ్రామపరిపాలనరంగంలో వంశపార్యా పరంగాకొనసా గుతున్న, పటేల్, పట్వారి, కులకర్ణి వ్యవస్థను రద్దు చేస్తూ సామజిక న్యాయంఅమలు, కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న గొప్ప సంఘ సంస్కర్త ఛత్రపతి సాహు మహారాజ్ , పూలె ను ఆదర్శంగా తీసుకొని స్త్రీలు, బాలికల విద్య కోసం పాఠశాల లను ఏర్పాటు చేసి పూర్తి ఉచితవిద్యనందించడం తోపాటు బాలికలకు హాస్టళ్లను ఏర్పాటుచేశారు. బాల్య వివాహల నిర్మూలన కోసం కృషి చేయడం తోపాటు కులాంతర వివాహలను చట్టబద్దం చేశారు. తన పాలన లో వ్యవసాయమే జీవనాదారంగా బతుకుతున్న రైతులు పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల పై ఆధారపడి నష్ట పోకుండా సహకార సంఘాలను ఏర్పాటు చేసి రైతులకు, చేయూతనిచ్చారు.1919మే నెల మూడు తారీకు న వెట్టి చాకిరీ వ్యవస్థ ను రద్దు చేస్తూ చట్టం చేసి బానిసత్వ నిర్మూలనకు శ్రీకారం చుట్టారు. అస్పృశ్యుల హక్కుల సాధన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించినమూక్ నాయక్. పత్రికను నడపడానికి సాహు మహారాజ్ రాజు ఆర్థిక సాయం అందించడం తోపాటు అంబేద్కర్ గారు ఇంగ్లాండ్ వెళ్లి ఉన్నత చదువులు చదవడానికి ఆర్థిక సాయం అందించి ఆదుకున్న త్యాగశీలి చత్రపతి సాహు మహారాజు గారు 06-05-1922 నాడు భౌతికంగా ఆయన దూరమైనా ఆయన దేశ ప్రజల మనసుల్లో చిరంజీవి గానిలిచిపోయారు, స్వతంత్రానికి పూర్వమే అణగారిన కులాల ప్రజలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి చరిత్ర సృష్టించారు చత్రపతి సాహు మహారాజ్ హక్కులకు దూరమైన ప్రజల నుండి వచ్చిన నాయకులు మాత్రమే వారి హక్కుల కోసం పనిచేస్తాను, దేశానికి స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు దాటినా రాజ్యాంగ ఫలాలు బీసీలకు సంపూర్ణంగా అందకపోవడం సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధం, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతో పాటు,రాజకీయరంగంలో కూడా రిజర్వేషన్లు కావాలని గత 70 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్నా ప్రజాస్వామ్య దేశంలో మెజార్టీ ప్రజల అరిగోస ను పట్టించుకునే నాధుడే లేడు. చత్రపతి సాహు మహారాజు స్ఫూర్తితో బీసీలు మిలిటెంట్ ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలి. ఓటరుగా మిగిలిపోకుండా, ఓటు బ్యాంకు రాజకీయాలను చదరగొట్టి, మెజార్టీ ఓటరులు పాలనవైపు అడుగులు వేసినప్పుడే చత్రపతి సాహు మహారాజు ఆశించిన, నిజమైన సమ సమాజ నిర్మాణం పూర్తవుతుంది.

# విదేశీ మారక నిల్వలు పెంచడం ఎలా?

### దిగుమతులు దెబ్బతీస్తుంటే తెలియదా? ఎగుమతులను విస్మరించడంతోనే సమస్య

న్యూఢిల్లీ, : మనవిదేశా మారక నిల్వలు పెరగాలంటే ఎగుమతులు పెరగాలి. దిగుమతలు తగ్గాలి. ఈ సూత్రాన్ని పాటించాల్సిన పాలకులు దీనిని పట్టించుకోవడం లేదు. పంటల దిగుబడి పెరుగుతున్నా వాటిని ఆదయ వనరుగా మార్చుకోవడంలో కేంద్రం విఫలం అవుతోంది. విదేశీమారక నిల్వలు తగ్గిపోతుంటే విదేశీ పెట్టుబడిదారులు ఆ దేశంలో తాము పెట్టిన పెట్టుబడులను వెనక్కి తీసేసుకుంటారు. సాధారణంగా 7-10 నెలలపాటు ముడిచమురు దిగుమతులకు సరిపడా విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఉంటే ఆ దేశ పరపతి బాగున్నట్టుగా అంచనా వేస్తారు. 1991లో మన దేశం వద్ద కేవలం 2 వారాలకు సరిపడా మాత్రమే విదేశీ మారక ద్రవ్య నిల్వలున్నాయి. అందుకే మన బంగారాన్ని లండన్‌కి పంపి తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆనాటి చంద్రశేఖర్ ప్రభుత్వం బంగారం తాకట్టు పెట్టింది. పివి నరసింహారావు ప్రధాని అయ్యాక ఆర్థిక సంస్కరణలు చేపట్టడంతో దేశం దారికి వచ్చింది. తాకట్టు పెట్టిన బంగారాన్ని వడిపంచుకోగలిగాం. దీంతో మళ్లీ మనదేశ ఆర్థిక వ్యవస్థ గాడిన పడిందంటే ఆ మహానుభావుడి చొరవే కారణం. ఇప్పుడు మోడీ కూడా అలాంటి చొరవ లేదా సంస్కరణలకు దిగాలి. మూడీస్, ఎస్ అండ్ పి, ఫిచ్ వంటి అంతర్జాతీయ సంస్థలు.. ఫారెక్స్ రిజర్వ్ ఎక్కువగా ఉన్న దేశాలకు మంచి రేటింగ్ ఇస్తాయి. ఆ రేటింగ్ ఎంత ఎక్కువ ఉంటే అంత తక్కువ వడ్డీకి అప్పులు లభిస్తాయి. ఒక దేశం విదేశాల నుంచి అప్పు తీసుకోవాలనుకుంటే.. ఆయా దేశాలు సదరు దేశం వద్ద విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఎంత ఉన్నాయనే విషయాన్నే చూస్తాయి. ఇప్పుడు మన వద్ద విదేశీ మారక ద్రవ్య నిల్వలు దాదాపు 9 నుంచి 11 నెలలకు సరిపడా ఉన్నప్పటికీ.. పరిస్థితులు మన చేతుల్లో లేవు. పశ్చిమాసియాలో యుద్ధం ఇప్పట్లో ముగిసేలాగా కనిపించట్లేదు. ముడిచమురు ధరల భారంతోపాటు.. ఎరువుల ధరలు కూడా భారీగా పెరిగిపోయే ప్రమాదం కనపడుతోంది. అంటే వాటి దిగుమతుల కోసం చేయాల్సిన ఖర్చు మరింతగా పెరిగిపోయి డాలర్ల రిజర్వు అనుకున్నదానికంటే వేగంగా కరిగిపోయే ముప్పుంది. దీనికితోడు.. మనకు వచ్చే విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో ఎక్కువ భాగం గల్ఫ్ దేశాల నుంచి వచ్చేవే. అక్కడున్న భారతీయులు మనదేశంలో ఉన్న తమ కుటుంబసభ్యులకు పంపే డబ్బు కారణంగా విదేశీ మారకం భారీగా పెరిగింది.. యుద్ధం దెబ్బకు అతలాకుతలమైన గల్ఫ్ దేశాల్లో ఉంటున్న మనవాళ్లు పంపే డబ్బు తగ్గిపోతోంది. దీనికితోడు.. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మన ఎగుమతులకు, తద్వారా మనకు రావాల్సిన డాలర్లకు కూడా ఆటంకం కలుగుతోంది. ఒకవైపు మనకు రావాల్సిన విదేశీ మారక ద్రవ్యంలో కోత పడుతుండగా, మరోవైపు మన వద్ద ఉన్న నిల్వలు కరిగిపోతున్నాయి. 2025-26 బడ్జెట్ అంచనాల ప్రకారం, దేశ జాతీయ రుణం అక్షరాలా రూ.235.4 లక్షల కోట్లు. 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే నాటికి మన అప్పు కేవలం రూ.54.9 లక్షల కోట్లు మాత్రమే. అంటే, కేవలం పదేండ్ల కాలంలో దేశం చేసిన అప్పు 4.3 రెట్లు పెరిగింది. ప్రతి భారతీయుడిపై సగటున రూ.1.66 లక్షల అప్పు ఉన్నది. జీడీపీలో అప్పు నిష్పత్తి 67 శాతం నుంచి 83.9శాతానికి చేరుకున్నది. భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని పాలకులు గర్వంగా చెప్తుంటారు. 3.73 ట్రిలియన్ల డాలర్ల జీడీపీతో మనం ఆ స్థానంలో ఉన్నమాట నిజమే. కానీ, ఇందులో ఒక పెద్ద మాయ ఉన్నది. ఒక దేశం ఎంత ధనవంతమైనదో చెప్పాల్సింది దాని మొత్తం ఆదాయం కాదు, ఆ దేశ పౌరుడి తలసరి ఆదాయం. దేశ ఆర్థిక శక్తిని తలసరి ఆదాయపరంగా విశ్లేషిస్తే విస్తుపోయే వాస్తవాలు కనిపిస్తాయి. ఆదాయ పంపిణీలో ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మనం ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నామని, సంపద కేవలం పైస్థాయిలోనే కేంద్రీకృతమై సామాన్యుడి వరకు ఆశించిన స్థాయిలో చేరటం లేదని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఒక్క అమెరికన్ సంపాదన మన దేశంలోని 30 మంది పౌరుల మొత్తం ఆదాయంతో సమానం. జనాభాపరంగా మనం పెద్ద దేశం కాబట్టి జీడీపీ పెద్దదిగా కనిపిస్తుంది. కానీ పౌరుడి జీవన ప్రమాణాల విషయానికి వస్తే ఐఎంఎఫ్ లెక్కల ప్రకారం మనం ప్రపంచంలో 136వ స్థానంలో ఉన్నాం. 2014 ఎన్నికల సమయంలో రూపాయి విలువ పడిపోతుంటే అప్పటి పాలక వర్గాన్ని బీజేపీ తీవ్రంగా విమర్శించింది. అప్పుడు డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.60. ఇప్పుడు అది రూ.94 దాటిపోయింది. పదేండ్లలో రూపాయి విలువ 40శాతం పైగా కుప్పకూలింది. రూపాయి బలహీనపడటం అంటే మనం విదేశాల నుంచి కొనే పెట్రోల్, డీజిల్, వంట నూనె ధరలు పెరగటం. ఈ భారం నేరుగా సామాన్యుడి వంటగదిపై పడుతున్నది. దేశానికి వెన్నెముక వంటి యువత ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో ఉన్నది. ప్రతి ఏటా కోటిన్నర మంది ఉద్యోగ మార్కెట్‌లోకి వస్తుంటే, ప్రభుత్వం సృష్టిస్తున్న అవకాశాలు కేవలం కొన్ని లక్షలు మాత్రమే. ఆర్థిక వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని చెప్పి చేపట్టిన నోట్ల రద్దు దేశాన్ని కుదిపేసింది. జీఎస్టీ అమలు ఒకే దేశం ఒక పన్ను అనేది వినటానికి బాగున్నా, దాని సంక్లిష్టమైన స్లాబ్‌లు చిన్న వ్యాపారులకు శాపంగా మారాయి. కోట్లాది చిన్న తరహా పరిశ్రమలు మూతపడ్డాయి. కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య ఆదాయ పంపిణీ గొడవలు నిత్యకృత్యమయ్యాయి. అచ్చే దిన్ అనేది కేవలం ఎన్నికల నినాదంగానే మిగిలిపోయింది.

# ఒత్తిడిలో పడితే నిర్వీర్యమే






మనిషికి ఒత్తిడి వల్ల ఎదురయ్యే అనర్థాలెన్నో... లెక్కలేనన్ని మానసిక, ఆరోగ్య సమస్యలు వస్తాయి చివరకు సంతానోత్పత్తి సామర్థ్యమూ దెబ్బతింటుంది వీర్యకణాల సంఖ్యను, బలాన్ని కుదించేస్తుంది. అందుకే ఒత్తిడి వద్దు... సోదరా! అధిక ఒత్తిడి వల్ల సంతానోత్పత్తి సమస్యలూ వస్తాయని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. వీర్యకణాల సంఖ్య పడిపోవడానికి, అవి బలహీనంగా కదలడానికి- అధిక ఒత్తిడి స్థాయిలతో సంబంధం ఉందని పరిశోధనలు తేల్చాయి. పురుషులు నిరంతరం ఒత్తిడికి లోనవడం వీర్యకణాల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడా విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జామిన్ బ్రహ్మభట్ అంటున్నారు. ఏం జరుగుతుంది?:ఒత్తిడి వల్ల.. శరీరం చేసే పనుల తీరు తెన్నులే మారిపోతాయి. ఒత్తిడి కలిగినప్పుడు, శరీరం కార్టిసాల్, అడ్రినలిన్ వంటి హార్మోన్లను విడుదల చేస్తుంది. ఒత్తిడి సమయాల్లో మనం స్పందించడానికి సహాయపడే శరీర అంతర్నిర్మిత హెచ్చరిక వ్యవస్థలో ఇదో భాగం. స్వల్పకాలంలో ఇది మంచిదే. కానీ ఒత్తిడి వారాలు, నెలల పాటు కొనసాగినప్పుడు నిద్ర దెబ్బతింటుంది. శక్తి తగ్గిపోతుంది. మానసిక స్థితి మారుతుంది. బరువు పెరుగుతాం. లైంగిక వాంఛ తగ్గిపోతుంది. కొందరు దుర్వ్యసనాలకు అలవాటు పడతారు. దీనివల్ల సంతానోత్పత్తి సమస్యల్ని ఎదుర్కొంటారు. శుక్రకణాలు ఉత్పత్తి అయి, పరిపక్వం చెంది, వీర్యంలో కనిపించడానికి సుమారు రెండు, మూడు నెలల సమయం పడుతుంది. దీర్ఘకాలిక అలసట, నిద్రలేమి.. శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను పెంచుతాయి. ఇది శుక్రకణాలను నేరుగా దెబ్బతీస్తుంది. అధిక ఒత్తిడి స్థాయిలు శుక్రకణాల సంఖ్య తగ్గిపోవడం, అవి బలహీనంగా కదలడం, సరైన ఆకారం లేకపోవడం వంటి వాటికి దారితీస్తాయని పరిశోధనలు తేల్చాయి. దాదాపు 1,200 మందికి పైగా పురుషులపై జరిపిన ఓ అధ్యయనంలో- మధ్యస్థాయి ఒత్తిడి ఉన్న వారితో పోలిస్తే అధికస్థాయి ఒత్తిడి ఉన్నవారిలో వీర్యకణాల సాంద్రత, సంఖ్య బాగా తక్కువగా ఉన్నట్లు తేలింది.

ఏం చేయాలి?: ఒత్తిడి ఎందువల్ల కలుగుతుందో తొలుత గుర్తించాలి. తగినంతగా నిద్రపోతున్నారా? శారీరకంగా చురుకుగా ఉంటున్నారా? ఎక్కువగా మద్యం తాగుతున్నారా? మాదకద్రవ్యాలు వాడుతున్నారా? ఇత్యాది అంశాల్ని విశ్లేషిస్తే వారు ఎలాంటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నారో గుర్తించొచ్చు. డిజిటల్ వ్యాపకం మనలో విపరీతమైన ఒత్తిడి భావనలు కలగజేస్తుంది. చాలావరకు దానికి బానిస కాకుండా చూసుకోవాలి. నిద్ర టెస్టోస్టిరోన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. వీర్య కణాల వృద్ధికి టెస్టోస్టిరోన్ చాలా అవసరం. అందువల్ల 7 నుంచి 9 గంటలు నిద్రపోవడం మంచిది. క్రమం తప్పని శారీరక శ్రమ హార్మోన్ల నియంత్రణకు, కార్టిసాల్‌ను తగ్గించడానికి, ఆరోగ్యకరమైన బరువును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. జిమ్‌లో కఠినంగా వ్యాయామం చేయడం కంటే శరీర నిరంతర కదలికలు ముఖ్యం. అధికబరువు పురుషుల్లో ఈస్ట్రోజెన్ స్థాయిల్ని పెంచుతుంది, ఇది టెస్టోస్టిరోన్‌ను అణచేసి, వీర్య కణాల ఉత్పత్తిని ప్రేరేపించే హార్మోన్ల సంకేతాలకు అంతరాయం కలిగిస్తుంది. అందువల్ల బరువు తగ్గించుకోవడం మంచిది. కోటిన్, గంజాయి, అధిక ఆల్కహాల్ ఇవన్నీ వీర్యకణాలు తగ్గిపోవడానికి, బలహీనమైన చలనానికి, అసాధారణ కణ ఆకృతులకు కారణమవుతాయి. వీటిని తగ్గించుకోవడం మన చేతుల్లో ఉంటుంది. దీర్ఘకాలిక ఒత్తిడి శరీరాన్ని బలహీనపరుస్తుంటే, దాని ప్రభావం సంతానోత్పత్తి సామర్థ్యంపై పడొచ్చు. అందువల్ల ఒత్తిడి కారణాలను గుర్తించి, అది పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే.. సంతాన ప్రాప్తిరస్తు!

### జొన్న పంటను కొనుగోలు

## చేయాలంటూ రైతుల ధర్నా



ఆదిలాబాద్ : జొన్న పంటను కొనుగోలు చేయాలంటూ ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్ ఎదుట రైతులు ఆందోళన చేపట్టారు. పంట కొనుగోలులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జొన్నలను కొనుగోలు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించి నష్టపోతున్నామంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు ప్రారంభించి రైతుల పండించిన మొత్తం పంటను కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు మార్కెట్ యార్డ్‌కు రైతులు జొన్నలు భారీగా తీసుకురావడంతో మార్కెట్ ముందు వాహనాల రద్దీ నెలకొంది. నాలుగు రోజులుగా పంట కొనుగోలు నిలిచిపోవడంతో గురువారం నుంచి జొన్నల సేకరణ ప్రారంభిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. దీంతో రైతులు ఒకరోజు ముందుగానే పంటను మార్కెట్ కు తీసుకువచ్చారు. అధికారులు సరైన వసతులు కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్‌కు పోటెత్తిన మక్కలు..

### అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందిపడుతున్న రైతులు



ఆదిలాబాద్ : ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్‌కు రైతులు జొన్నలు భారీగా తీసుకురావడంతో మార్కెట్ ముందు వాహనాల రద్దీ నెలకొంది. నాలుగు రోజులుగా పంట కొనుగోలు నిలిచిపోవడంతో గురువారం నుంచి జొన్నల సేకరణ ప్రారంభిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. దీంతో రైతులు ఒకరోజు ముందుగానే పంటను మార్కెట్ కు తీసుకు వచ్చారు. మార్కెటింగ్ సిబ్బంది వాహనాలను లోనికి అనుమతించక పోవడంతో రైతులు మండుటెండలో పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వం జొన్న పంట కొనుగోళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దీంతో తాము నష్టపోతున్నామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంట కొనుగోళ్లలో జాప్యం జరగకుండా చూడాలని రైతులు పండించి న మొత్తం పంటను సేకరించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.

## ఎంపీడీవో సంధ్యకు డిప్యూటీ సీఈవోగా పదోన్నతి



మొయినాబాద్: గత నాలుగున్నరేళ్లుగా మొయినాబాద్‌లో ఎంపీడీవోగా సేవలు అందిస్తూ మండల ప్రజల మన్ననలు చూరగొన్న మృధుస్వభావి సంధ్యకు సిద్దిపేట జిల్లా డిప్యూటీ సీఈవోగా పదోన్నతి వరించింది. కాగా, ప్రస్తుతం ఎంపీవోగాఉన్న వెంకటేశ్వర్ రెడ్డి ఇంచార్జ్‌గా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లా డుతూ.. నా జీవితంలో ఈ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడానికి సిద్ధమవుతున్న తరుణంలో మీ అందరితో కలిసి పనిచేసే అవకాశం లభించినందుకు నేను ఎంతగానో కృతజ్ఞురాలిని అని చెప్పారు. ఈ 4 సంవత్సరాల 4 నెలల ప్రయాణం అద్భుతంగా సాగిందని, ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఈ ప్రయాణాన్ని నేను ఎప్పటికీ పదిలపరుచుకుంటానని అన్నారు. అలాగే నాకు అండగా నిలిచిన సహోద్యోగులు, అన్నింటికంటే ముఖ్యంగా స్నేహితులుగా ఉన్నందుకు మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

### పసికందును పీక్కుతిన్న కుక్కలు

పాల్వంచ టౌన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని బొల్లోరిగూడెంలో హృదయ విదారక ఘటన వెలుగుచూసింది. బొల్లోరిగూడెంలోని ఓ ప్రాంతంలో కుక్కలు పసికం దుతల భాగాన్ని పీక్కుతింటుండగా స్థానికులు గమనించి వెంటనే వాటిని తరిమికొట్టారు. ఈ దృశ్యాలను చూసిన ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనతో ప్రాంతంలో ఒక్కసారిగా కలకలం రేగింది. పసికందు అవశేషాలు అక్కడికి ఎలా చేరాయి? ఎవరు పడేశారు? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దుర్వాసన వ్యాపించడంతో సమీప ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

సమాచారం అందిన వెంటనే అధికారులు, పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# EDITORIAL

## Who Does the 1/70 Regulation Protect?

Even after 79 years of India's independence and despite tribal rights being recognized since 1950, numerous tribal land struggles continue to rage across the country. The slogan "Jal, Jungle, Zameen" (Water, Forest, Land) continues to ignite resistance in tribal regions. Historical evidence shows that tribal communities fought rebellions for their survival during the rule of the British, the Nizams, the Kakatiyas, and even the Mauryan emperors, when their very existence was under threat. From Sammakka and Saralamma, who fought the Kakatiya rulers for self-governance, to Ramji Gond and Komaram Bheem, who battled the Nizam's forces, tribal resistance has a long and powerful history. Similarly, in regions such as Maharashtra, Chanda, Bastar, and Jharkhand, legendary figures like Sidkaki Baburao, Veer Narayan Singh, Birsa Munda, Manik Fard, and Ballarsha fought until their last breath for the survival of their people and for India's freedom. Many were hanged or shot dead. In Andhra Pradesh, the struggle led by Alluri Sitarama Raju, stretching from Bhadrachalam to Rampachodavaram and Eluru, took the British more than two years to suppress. In Adilabad district, the Nizam sought assistance from the Mysore Maharaja's military forces to crush Komaram Bheem's movement. These incidents reflect the long-standing oppression and control exerted by feudal rulers over tribal communities. Even today, non-tribal settlers in Scheduled Areas continue to illegally acquire tribal lands through benami transactions, violating tribal rights. Tribal communities express concern that neither governments, rulers, nor tribal public representatives are paying sufficient attention to the atrocities committed by non-tribals in Agency areas. In 1993, the State High Court ruled that if a non-tribal purchases land from another non-tribal in violation of the 1/70 Regulation, both the buyer and seller lose their rights over that land. During the 1960s, tribal welfare received little attention until movements such as the Srikakulam Tribal Uprising, led by Naxalite groups, highlighted the plight of oppressed communities. Subsequently, discussions on tribal welfare gained momentum, and several new laws and institutions were introduced. One such law was Regulation 1 of 1970, which amended the 1959 legislation and introduced two significant changes: (1) Not only transfers of land from tribals to non-tribals, but also transfers between non-tribals within Scheduled Areas were declared invalid. (2) Non-tribals holding land in Scheduled Areas were required to prove that they had not acquired the land illegally. Until such proof was provided, the land would be presumed to belong to tribals. This clearly places the burden of proof on non-tribals. As a result, government authorities can issue notices to all non-tribals possessing land in Scheduled Areas even without a complaint from tribals, asking them to prove the legality of their ownership. If their explanation is found unsatisfactory, the land can be confiscated and redistributed to landless tribals. The 1993 State High Court judgment reaffirmed that when a non-tribal purchases land from another non-tribal in violation of the 1/70 Regulation, both parties lose their rights over the land. Furthermore, in the landmark Samatha case against a mining company in 1997, the Supreme Court ruled that government land in Scheduled Areas cannot be transferred to non-tribals and that even the State Government should be treated as a non-tribal entity under the provisions of the 1/70 Regulation. The amended law of 2015 further clarified that evicting tribals from forest lands they cultivate, interfering with their forest rights, or deceiving them into surrendering their agricultural lands and livelihoods amounts to an atrocity. Although strong legal protections exist for tribal communities, severe injustices continue in Agency areas. Following decades of tribal struggles led by activists and intellectuals in the 1960s, governments enacted laws such as the Land Transfer Regulation (LTR), the 1/70 Act, the PESA Gram Sabha provisions, the Money Lending Prohibition Act, and the Forest Rights Act to protect tribal communities. However, non-tribal migrants who settled illegally in Agency areas have accumulated economic, political, and social power. Ignoring tribal rights and legal protections, they continue to occupy tribal lands through benami arrangements and effectively rule as the actual beneficiaries. Claiming that tribal protections obstruct their interests, migrant non-tribals challenged Government Order (GO) No. 275 in the Andhra Pradesh Administrative Tribunal in 1998 and succeeded in getting it cancelled. Based on recommendations from the Single Line Administration and the Tribal Welfare Department, GO No. 3 was issued in January 2000 as a replacement. When migrant groups challenged GO No. 3 in the Supreme Court, the Court struck it down on April 22, 2020. As a result, many educated tribal youths in the Telugu-speaking states were left unemployed. Across the state, nearly 300,000 tribals applied for title deeds for podu cultivation lands. However, after the formation of Telangana, only about 12,000 beneficiaries received land titles. The struggle over podu cultivation rights continues to burn intensely across Telangana. Today, the condition of tribal communities has deteriorated to the point where they are neither accepted in villages nor allowed to live peacefully in forests. Regardless of the number of laws enacted for tribal development, unless those laws are effectively implemented

# Why Indian Parties Are Beginning To Look Like Political 'Spare Parts'



In the old imagination of Indian democracy, a seat was won after a campaign. The candidate filed nomination papers, voters listened to speeches, caste elders made their calculations, party workers fought over polling booths, and the Election Commission announced the result. Today, in several corners of the Republic, the more advanced practitioners of politics are trying something more efficient: win before the voter gets a chance to vote. Maharashtra's recent Legislative Council elections offer a telling example. Of the 17 seats from local authorities' constituencies, Mahayuti candidates se cured six unopposed victories after withdrawals by Maha Vikas Aghadi (MVA) candidates in Thane, Raigad-Ratnagiri-Sindhudurg, Pune, Ahilyanagar, Yavatmal and Wardha-Chandrapur-Gadchiroli. On paper, this is a legitimate democratic outcome. No contest, no polling, no uncertainty. In practice, it is more revealing. A great deal of politics has already happened before the official election. There were the usual signs of modern electoral management: withdrawals, rebels, independents, triangular contests and last-minute recalibration. In Ahilyanagar, controversy reportedly arose after an Independent candidate later claimed he had not voluntarily withdrawn. In Pune, multiple withdrawals paved the way for an unopposed victory. In Yavatmal, Congress and potential MVA-backed names withdrew. What voters eventually see is the result. What they do not always see is the pressure, persuasion, arithmetic, and inducement that may shape the field itself.

This is not new. But it has become more systematic. Surat in the 2024 Lok Sabha election remains the boldest recent template. The BJP's Mukesh Dalal was elected unopposed after the Congress candidate's nomination was rejected and other candidates withdrew. The Congress called it "match-fixing"; the BJP called it victory. Both descriptions, in their own way, captured the moment. In a first-past-the-post system, defeating rivals is one route. Ensuring that rivals do not remain in the fray is another.

***The Party As A Vehicle***

If Maharashtra shows the politics of withdrawal, Bengal offers the politics of transfer. The recent Trinamool Congress (TMC) rebellion, with rebel MPs moving towards the little-known Nationalist Citizens Party of India (NCPI), is the kind of episode that would have sounded comic had it not been so consequential. An obscure registered party suddenly becomes a national instrument. Legislators who might have faced political and legal hazards find, through a direct jump in a small party, a possible route of repositioning. The voter who chose one party now watches that mandate being transported through another political vehicle. This is ingenious, and deeply questionable. Ingenious because it understands the letter of the law, the limits of anti-defection provisions, the procedural role of the Speaker, and the political value of ambiguity. Questionable, because it reduces parties to containers. A party is no longer an ideological home, organisational family, or social coalition. It can become a shell, a route, a temporary address. India has thousands of political parties on paper, many of them registered but unrecognised. Some are genuine vehicles of local aspiration. Some represent caste, community or regional interests. Some are ideological experiments. But others are beginning to look like political spare parts: useful when the main engine needs reassembly. Maharashtra has already shown another version of this through the splits in Shiv Sena and the NCP. In both cases, the battle was not merely about who had the numbers, but who owned the name, the symbol, the memory, and the inheritance. The present anxiety in Uddhav Thackeray's camp shows how this tactic has acquired a second life: six of the Sena (UBT)'s nine MPs have been at the centre of revolt speculation, and several of them were the very faces who had helped Uddhav hold ground in the 2024 Lok Sabha election after the 2022 split. If they do leave, the blow will not be merely numerical; it will suggest that even post-split loyalists and constituency anchors can be turned into movable assets in the continuing battle over the Sena's inheritance. Indian politics has always had family disputes. What is new is the sophistication with which these disputes are converted into institutional advantage.

***The Welfare Model***

If one route to victory is to manage the field, another is to manage memory. Here, welfare has become the most powerful new election technology. In Maharashtra, the Mahayuti's Ladki Bahin scheme became a crucial electoral talking point, with direct cash support to women becoming not merely welfare but a political relationship. Similar "guarantee" politics helped the Congress in Karnataka and Telangana. The Aam Aadmi Party (AAP) built much of its urban appeal in Delhi around free electricity, water, schools, and mohalla clinics. The BJP has, at the national level, built an enormous welfare-and-beneficiary architecture around housing, toilets, cooking gas, foodgrain, and direct transfers. But the newer improvisation is sharper: women are no longer treated as a soft vote bank. They are being treated as a decisive political constituency.In Madhya Pradesh, the BJP's Ladli Behna scheme became a template for converting direct support to women into electoral reassurance. In Odisha, the BJP's Subhadra promise was designed not only as welfare, but as a direct challenge to the BJD's long-cultivated relationship with women's self-help groups. In Bihar, Nitish Kumar's pre-poll cash transfer to women under the Mukhyamantri Mahila Rojgar Yojana showed how ruling parties can compress welfare, timing, and electoral messaging into a single act. In Andhra Pradesh, the TDP-Jana Sena-BJP alliance packaged welfare as "Super Six", while the YSR Congress countered with its own welfare-first idiom. Different states, different parties, same insight: the household is now a battlefield, and the woman voter is often the central gatekeeper.

# The Iran Paradox: 2 Things That Can Derail The Peace Process



The US-Iran peace process is well and truly on. In accordance with the provisions of the 14-Point MoU that was signed on June 16, the first round of talks were held in Burgenstock, Switzerland, on June 22. It resulted in the agreement for a roadmap of 60 days, which involves many confidence-building measures before the really tricky issues are discussed and agreed upon. Coming in the backdrop of many doubts and apprehensions if and when the talks will take place, mainly due to the continuing ceasefire violations in Southern Lebanon and the occasional threat from President Trump of restarting the war and bombing Iran, this roadmap is indeed a welcome step. However, the bigger question is not the the roadmap itself but whether it can finally lead to an acceptable deal that can ensure lasting peace in the region, battered by war and instability for almost three years since the outbreak of Gaza war in October 2023.

***The Roadmap***

The roadmap is a follow-up of the 14-Point MoU, which was digitally signed by President Trump and President Pezeshkian on June 16. It calls for the formation of a high-level committee for political oversight, technical working groups on nuclear and sanctions issues, and a dispute resolution mechanism. It provides for a communication line to be established between parties, especially Iran and the US, to ensure safe passage for commercial vessels through the Strait of Hormuz - a key provision of the 14-Point MoU. Some of the other key provisions of the roadmap are:

A de-escalation and monitoring unit will also be created to ensure compliance of the ceasefire and the cessation of military operations in Lebanon.

Iran to receive sanctions waiver from the US Treasury Department to sell crude oil, gas, and petrochemical products freely for a period of 60 days, up to August 21, 2026.

An agreement with Qatar regarding the release of Iran's frozen assets.

A working group on nuclear file, which will commence talks on the future of Iran's nuclear programme. It also involves Iran permitting IAEA inspectors to return to the country provided that other critical conditions as per clauses 1 (Lebanon ceasefire), 4 and 5 (Strait of Hormuz), 10 (removal of sanctions on oil sales) and 11(unfreezing of Iranian funds and assets) of the MoU have been implemented.

***Why A Deal Is Still Elusive***

The MoU and the roadmap are already facing severe criticism both in the US as well as Israel. Many are terming it as America's abject surrender to Iran, while most are questioning the whole purpose of the war if at the end of it, Iran had to be awarded with revocations of sanctions and unfreezing of funds and assets. More importantly, the MoU terms clearly indicate that none of the two primary objectives of the war in Iran, ie., complete destruction of its nuclear programme or its ballistic missiles programme, has been achieved. On the third implied (or desired) objective of regime change in Iran, the outcome of the war has been contrary to the intentions. Not only has the regime survived but the war has cemented the hold of the regime in Iran, with an added factor of the Revolutionary Guards having tighter control over critical issues, as well as an elusive Supreme Leader who may well turn out to be more hardline than the previous one.

Precedents of previous deals and MoU do not inspire confidence either. Most recent is the 'Board of Peace' in Gaza. Established under the chairmanship of President Trump himself, it may have ended the war in Gaza formally. But little has moved beyond it. Despite the '20-Point Plan' that laid out the charter for peace and was formally endorsed by the UN Security Council on November 17, 2025 (UNSC Resolution 2803 of 2025), not much has moved.

Even though Phase-1 of the Gaza ceasefire was largely successful in returning all hostages back to Israel and pulling back Israeli forces to the 'Yellow Line', it is the Phase-2 that was more critical to the future of Gaza. That had three vital components. The first is the establishment and positioning of the International Stabilisation Force (ISF), second is the disarming of Hamas and demilitarisation of Gaza, and third is the governance of Gaza by a technocratic, apolitical Palestinian committee, with oversight and supervision by the "Board of Peace". However, all that remains on paper.

Israel continues its operations in the Gaza strip with impunity, Netanyahu has called for expansion of territory in Gaza under Israeli control from the current 53% to 70%, and the officially reported toll of people killed in Gaza since October 10, 2025 (the day ceasefire came into effect) has crossed 1,000. Also, there is neither any clarity nor consensus on the provision of troops by partner countries for the International Stabilisation Force (ISF) in Gaza, which is to be led by Major General Jasper Jeffers from the US. Plus, of the estimated USD 20 billion required for reconstruction of Gaza, there is hardly any money in the kitty yet. The war in Gaza thus remains an unending saga of despair, frustration and human tragedy.

There is, therefore, the fear that the Iran peace process may face a similar fate. While it is clear that neither Iran or the US have any appetite for more war, the possibility of talks extending for months and years on two crucial issues - the nuclear and the ballistic missile programmes - may turn this roadmap into an unending saga. The fear of the US and/or Israel reneging on a deal in the future also poses questions about the prospects of lasting peace. The previous two instances, of June 2025 - when Israel launched strikes into Iran just when US-Iran nuclear talks were progressing well - or February 2026, when Oman announced an agreement on key issues of nuclear programme between the US and Iran, do not inspire confidence. Also, the previous nuclear deal with Iran, signed in July 2015 and ratified by the UN Security Council, was unilaterally revoked by the US in May 2018 under President Trump's first term. All these precedents put into question not only the success of the roadmap but also the guarantees that a deal, if agreed upon, will actually endure. The implementation of the roadmap has started in earnest, from both ends.

# మ్యాచ్ మేకింగ్ 2.0



ఒకప్పుడు పెళ్లిచూపులంటే.. అటేడు తరాలు, ఇటేడు తరాల గురించి పెద్దలు మాట్లాడుకున్నాకే మొదలయ్యేవి. తేనీటితో వచ్చే వధువుని నిమిషాల్లో చూసి నూరేళ్ల బంధానికి క్షణంలో ఓ నిర్ణయం చెప్పాల్సి ఉండేది. తరాలు మారాయి. ఏడు తరాల ముచ్చట్లు మూలపడ్డాయి. వెనుక ఉన్న ఆస్తులు, మీదఉన్న బాధ్యతలు ముందుకొచ్చాయి. ఒక్క ఫొటో అప్‌లోడ్ చేస్తే చాలు.. కంప్యూటర్ ఆల్గారిథమే ఓ తోడుని వెదికిపెట్టే మ్యాట్రిమోని సైట్లు ఎంట్రీ ఇచ్చాయి. నేటితరానికి ఈ సైట్లూ బోర్ కొట్టినట్టు ఉన్నాయి. ఆన్‌లైన్‌లో అంతులేని స్క్రోలింగ్ కంటే.. ఆఫ్‌లైన్‌లో ఆత్మీయ సమావేశంలోనే తోడుని వెదుక్కుంటున్నాయి. ఇలాంటివారిలో కొత్త ఆశలు రేకెత్తించి.. తోడుకోసం దౌడు తీయిస్తున్న మ్యాచ్ మేకింగ్ ఈవెంట్స్ వచ్చేస్తున్నాయ్. దూరభారమని మ్యాట్రిమోనీలో సంబంధాలు వెదుక్కుంటే.. వేల ప్రొఫైల్స్, అంతులేని స్క్రోలింగ్, గంటల కొద్దీ చాటింగ్ సమయాన్ని తినేస్తోంది. అన్నీ కుదిరాక.. తీరా కలిశాక కొందరికి నిరాశే మిగులుతున్నది. స్క్రీన్ మీద కనిపించినట్టుగా మనుషులు ఉండరు. అప్‌లోడ్ చేసినట్లుగా ప్రొఫైల్ ఉండదు. మ్యాట్రిమోనీల్లో ఎంతోమందికి ఎదురయ్యే చేదు అనుభవమిది. అందుకే, టెక్నాలజీ అనేది పరిచయానికి వారధిగా ఉండాలి. అదే జీవితం కావొద్దు. ఆదర్శాలు, వివాదాలు లేకుండా పారదర్శకంగా పెళ్లి చూపులు ఉండాలని నేటితరం కోరుకుంటోంది. అందుకే పెళ్లిచూపులు మళ్లా ఆఫ్‌లైన్‌లోకి మారిపోతున్నాయ్. ఇటేడు తరాలు, అటేడు తరాలు కాకుండా.. ఇద్దరి ఆలోచనలు కలిస్తే చాలు కలిసి పయనిద్దామనే పెళ్లి ప్రమాణాలు పెట్టుకుంటోంది యువత. ఈ కొత్త ప్రమాణాలకు తగ్గట్టు 'పర్సనలైజ్డ్ మ్యాచ్ మేకింగ్' ఈవెంట్లు టెంట్లు వేసి పిలుస్తున్నాయ్. మ్యాచ్ మేకింగ్ యాప్స్‌లో వేల మందిని చూడటం కంటే.. తమ అభిరుచులకు తగ్గట్టుగా ఉండే నలుగురిని నేరుగా కలవడమే మేలనుకుంటున్న వాళ్లు ఈ ఈవెంట్లకు పోలోమంటూ వస్తున్నారు. 'స్పీడ్ డేటింగ్', 'సింగిల్స్ మిక్సర్', 'కర్యూటెడ్ డిన్నర్స్' పేరుతో మెట్రో నగరాల్లో పెళ్లి చూపులు చూడముచ్చటగా జరుగుతున్నాయ్.

ఏడడుగుల కోసం తొలి అడుగు: పెళ్లి పంట పండించడానికి కలవాల్సింది మనస్తత్వాలు కానీ, అల్గారిథమ్స్ కాదని భావించేవాళ్లు మనసుని అర్థం చేసుకోవడానికి ఆఫ్‌లైన్‌లోకి వస్తున్నారు. ప్రొఫైల్ సరిపోయినా.. పర్సనల్ ఇంట్రెస్ట్‌లు కూడా సరిపోవాలని కోరుకుంటున్నారు. ఒకటీ, రెండు సిట్టింగుల్లో మాటామాటా కలిపి తనేమిటో చెబుతూ, అవతలివాళ్లేమిటో తెలుసుకుంటున్నారు. ఇలాంటి మాటల ముచ్చట్లు కలపడానికే ప్రైవేట్ ఈవెంట్స్. మ్యాచ్ మేకింగ్ ఈవెంట్లలో కావాలనుకున్న వాళ్లను కలుపుకొనిపోతే సమయం సరదాగా గడిచిపోతుంది. విందు, వినోదాలతోపాటు అర్థం చేసుకోవాల్సిన మనుషితో సమయం గడిచిపోతుంది. ఇక్కడ 'వైబ్'ని చెక్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఒకరికొకరు అర్థమైతే ఏడడుగుల బంధానికి అక్కడే తొలి అడుగు పడుతుంది.

యంగ్ ఫీలింగ్స్!: ఆన్‌లైన్‌లో చూసేది కేవలం 'ప్రదర్శన' మాత్రమే. మనిషి హావభావాలు, మాటతీరు, నిజాయతీ ముఖాముఖిగా మాట్లాడుకున్నప్పుడే తెలుస్తాయి. 'స్క్రీన్ మీద వందసార్లు చూసే కంటే.. ఒక్కసారి కళ్లలోకి చూసి మాట్లాడటం మిన్న' అని యువత భావిస్తోంది. డేటింగ్ యాప్స్ బోర్ కొట్టిన వారు, తోడు కోసం సీరియస్‌గా వెతికేవారు మళ్లీ రియాలిటీ వైపు అడుగులు వేస్తున్నారు. ఇది ఎంతమేలంటే.. ఫేక్ ఐడీ భయం లేదు. పూర్తిగా వెరిఫై చేసిన వ్యక్తులను మాత్రమే ఈవెంట్‌కి అనుమతిస్తారు. కాబట్టి సందేహాలు లేకుండా సంబంధాన్ని కలుపుకోవచ్చు. ఈ సౌలభ్యం వల్లే యువత ఈ ట్రెండ్‌ని ఆదరిస్తోంది. ఈ కొత్త మార్పు వివాహ వ్యవస్థలో పారదర్శకతను, ఆత్మీయతను పెంపొందిస్తుందని ఆశిద్దాం!

# ప్రయాణాల్లో పడుకోవట్లేదా?!



వేసవి సెలవులు వచ్చాయంటే.. పల్లెలకు, టూర్లకు ప్లాన్ చేస్తుంటారు. నచ్చిన ప్రాంతాలకు ప్రయాణాలు కట్టేస్తుంటారు. అయితే, ట్రావెలింగ్‌ను పిల్లలు ఎంజాయ్ చేసినా..

నిద్ర పోవడంలో ఇబ్బంది పడుతుంటారు. పరిసరాల మార్పు, ప్రయాణపు షెడ్యూల్, ప్రయాణం లోని ఉత్సాహం.. ఇవన్నీ పిల్లల నిద్రకు అంతరాయం కలిగిస్తాయి. దాంతో, మరుసటి రోజు చిరాకుగా, అలసిపోయినట్లు కనిపిస్తారు. తగినంత నిద్ర లేకపోతే.. పిల్లలతోపాటు తల్లిదండ్రులకూ ఇబ్బందిగా ఉంటుంది. ఇలాంటి వారికి నిపుణులు కొన్ని సలహాలు అందిస్తున్నారు.

**New Delhi:** The National Investigation Agency (NIA) on Wednesday morning moved to secure forensic evidence and gather information from the sites of the recent blast in Punjab. The team will assist state authorities in investigating the explosion, the sources said.According to the sources, the National Investigation Agency teams are currently en route to the blast sites in Jalandhar and Amritsar, where they are expected to arrive shortly to gather information and assist the Punjab Police in the investigation. Meanwhile, expressing suspicion over the timing of the incidents, Congress leader Raj Kumar told ANI, "All this is happening because elections are about to take place in the state. This area comes under the central government. Neither the central nor the state government is able to control the situation here. I think there is a conspiracy to rig the elections in Punjab..." LoP in the Punjab assembly and Senior Congress leader Partap Bajwa said, "Back-to-back blasts in a single day cannot be brushed aside as coincidence, first Jalandhar and then Amritsar. The Punjab government must act swiftly to identify and bring to justice those behind these incidents. At a time when several conspiracy theories are circulating and fear is spreading among the general public, the administration cannot afford silence or complacency. Punjab has already been grappling with serious challenges like youth unemployment and lack of opportunities. Any attempt to disturb peace and stability will only deepen the sense of uncertainty among our people. Punjab cannot afford another phase of instability. Maintaining law and order and restoring public confidence must be the government's top priority." On Wednesday, Amritsar police restricted public movement in certain areas to investigate the nature of a sudden blast reported in Khasa near the cantonment area in Amritsar on Tuesday. Assistant Sub-Inspector Karam Singh informed that the roads are currently closed for surveillance. Assistant Sub-Inspector (ASI) Karam Singh, while speaking to ANI, said, "I got to know that an explosion has taken place here. We'll close the road for surveillance." Expressing fear over the potential disruption of peace, Punjab Congress President and MP Amarinder Singh Raja Warring, in a post on X, wrote, "Back-to-back blasts have shaken Punjab. Yesterday in Jalandhar, and now near Khasa Camp in Amritsar -- this is deeply alarming. Who is trying to destabilise our state? Why has the Punjab Government failed to prevent such incidents? What is the Government of India doing? Repeated lapses point to a serious breakdown of intelligence and security. Punjab's peace cannot be compromised. We demand accountability and immediate action." On Tuesday, a blast occured in Khasa near the cantonment area in Amritsar at around 10:50 pm, prompting a swift response from police and security agencies. No casualties were reported. Speaking to ANI, SP Aditya S. Warrier said police received information about the suspected blast, and senior officers immediately rushed to the spot along with the army personnel stationed in the cantonment area. The Bomb Disposal Squad (BDS) was called to conduct a thorough inspection. The Forensic Science Laboratory (FSL) team collected samples and evidence from the site. The collected material was sent for analysis to determine the nature and cause of the incident .Amritsar SP Aditya Warrior told ANI, "At around 10.50 pm, the police received a complaint about a sound of a blast near Khassa cantonment... The police team reached the spot along with the senior officials of the army residing in the cantonment. The BDS team was also called, which conducted a check there. The FSL team gathered the evidence, and it has been sent for sampling and testing. We are checking how many blasts have occurred and how." Preliminary investigation is underway, and further details are awaited.

## '40 Men In 3 Hours': Hyderabad Cop Goes Undercover At Midnight, Exposes Chilling Reality Of Women's Safety

In a striking late-night field exercise, IPS officer Sumathi, Commissioner of Police, Malkajgiri, stood alone at Hyderabad's Dilsukhnagar bus stop to understand the reality women face after dark. Between 12:30 am and 3:30 am, 40 men approached her, many allegedly intoxicated, making unsolicited advances, vulgar remarks, and repeated attempts at conversation. The men, ranging from students to working professionals, failed to recognise the senior officer, who is in her 50s. What unfolded was a revealing glimpse of the everyday harassment women often endure in public spaces at night.

Rather than limiting the operation to detention, the police identified those involved, counselled them, and issued strict warnings about their behaviour towards women. The approach highlighted not just enforcement, but also the need for behavioural change. This was not a one-off effort. Around 25 years ago, as a young DSP near Kazipet railway station, Sumathi had conducted a similar exercise to assess women's safety at the ground level. Decades later, even in a top leadership role, she chose to step into the field again, prioritising firsthand understanding over deskbound oversight. While her commitment to policing has drawn praise, the exercise underscores an uncomfortable truth: for many women, stepping out alone at night still comes with significant risks.

# 'Dooba Do Airline': Ex-SpiceJet Cabin Crew Claims FnF Due Of ?1.44 Lakh Unpaid Even After 3 Years; Video Goes Viral



Days after former cabin crew member Rishita Bhardwaj publicly accused SpiceJet of delaying her full and final (FnF) settlement, another ex-employee has come forward with a similar allegation, claiming she has been waiting for her dues for over three years. The former cabin crew member shared her experience through an Instagram video, alleging that despite resigning from the airline three years ago, her FnF payment worth ?1,44,000 remains unpaid. She further claimed that several colleagues who left the company around the same time are facing the same issue.

**'Three years and still waiting'**

In the video, the ex-employee expressed frustration over what she described as repeated explanations from the airline regarding financial losses. "Reason dete hai ki company loss me chal rahi hai. Loss me chal rahi hai 3 saal se lekin doob nahi rahi," she said, questioning how employees could be expected to wait indefinitely for their payments. She went on to criticise the airline's functioning, adding, "Zarurat nahi hai aisi company chalane ki jaha tum apne crew, captains, ex-employees ko time se payment nahi de rahe ho toh. Bandh kardo airlines." The video quickly gained traction online, drawing attention from other former aviation employees who claimed to have faced similar delays.

**More employees share similar experiences**

Several users flooded the comment section with their own grievances. One commenter alleged that they were unable to obtain even basic employment documentation. "I have not yet received my experience letter or the full and final settlement… I was informed that I need to make a payment to the company before the experience letter can be issued," the user wrote. Others echoed comparable concerns, with one person claiming, "It's been 4 years I didn't get mine," while another added, "Atleast someone is talking about."

**Growing online backlash**

The resurfacing of multiple complaints has intensified scrutiny around employee settlements in the aviation sector, particularly as airlines continue to recover from pandemic-era financial strain. While SpiceJet has not publicly responded to these latest allegations at the time of writing, the viral posts have sparked debate online about employee rights, delayed payouts, and accountability within the industry. As more former staff members speak up, the controversy appears far from over.

# ఖర్చులు తగ్గింపు... మోడీ నుంచే..!



ఢిల్లీ,: మంచో చెడో...ప్రధాని మోడీ చేసిన ఓ సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇంకా మారాల్సి ఉంది. దీనిపై పైనుంచి కింది వరకు చర్చించాలి. అదేంటంటే ఖర్చులు తగ్గించాలి. బంగారం కొనగూడదు.. ఇంధనం తగ్గించుకుని వాహనాలను మూలన పెట్టాలి. లేదా తక్కువ మోతాదులో ఇంధనం వాడుకోవాలి. దేశహితం కోసం ఇది మంచిదే. అయితే ఎవరు ఖర్చులు తగ్గించాలన్నదే ముఖ్యం. దేశ అర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి ముందుగా ఖర్చుల జాబితాను రూపొందించి తగ్గించాలి. ప్రధాని మొదలు, ఎమ్మెల్యేల వరకు ఖర్చులు తగ్గించే ప్రయత్నం నేటినుంచే మొదలు పెడితే మంచిది. ఇందులో ప్రధానంగా రాజకీయ నాయకలు నుంచి తగ్గింపు మొదలైతే దేశం దరిద్రం పోతుంది. ముందుగా వారి జీతభత్యాల్లో కోత పెట్టాలి. వేలకోట్లు జీతభత్యాలు, విమాన ఖర్చులు, కార్లు, కాన్వాయ్‌ల ఖర్చులు వెంటనే కోత విధించాలి. ప్రధాని పిలుపు మేరకు దేశ ప్రజలు ఇంధన వినియోగం, బంగారం కొనుగోళ్లు, వంట నూనెల వినియోగం 10 శాతం తగ్గించుకుని, ఎరువుల దిగుమతులను 50శాతం మేర తగ్గించి, అనవసర విదేశీ పర్యటనలను మానుకుంటే.. ఏడాదిలో 4500 కోట్ల డాలర్ల మేర విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఆదా చేయొచ్చని ఒక అంచనా. అంటే మన కరెన్సీలో దాదాపుగా రూ.4.3 లక్షల కోట్లు అన్న మాట. ఇది మంచి సలహా గనక ఎవరు తగ్గించుకోవాలన్న చర్చ మొదలు పెట్టాలి. అందుకే రాజకీయంగా అవుతున్న దుబారాను ముందుగా తగ్గించాలి. ఈ ఖర్చులు తగ్గితే విదేశీ మారకం నిల్వలు పెరుగుతాయి. దేశ జిడిపి పెరుగుతుంది. ప్రజలకు నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు దక్కుతాయి. రాజకీయ నాయకులు జీతభత్యాలు, కార్లు, విమానాలు, హెలికాప్టర్ల ఖర్చులు, అనవసరంగా విదేశీ టూర్లు, ఉచిత పథకాలు వంటివన్నింటిపైనా బ్యాన్ విధించాలి. ముందుగా ప్రధాని మోడీ టూర్లు తగ్గాలి. సిఎంల ప్రమాణాలకు సిఎంలను, కేంద్రమంత్రులను పిలవడం వల్ల ఎంత ఖర్చయ్యిందో లెక్కలు చెప్పాలి. అట్టహాసపు ప్రమాణ స్వీకారాల ఖర్చును దేశంపై రుద్దడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. చంద్రబాబు లాంటి వారు హెలికాప్టర్లు వేసుకుని పెన్షన్లు పంచడానికి వెళ్లడాన్ని నిషేధించాలి. అనవసర ఖర్చులతో రాష్ట్ర ఖజనాలను గుల్లచేసిన వారినుంచి ఆ మొత్తాలను రాబట్టాలి. ఇందుకోసం ఎంతటి కఠిన నిర్ణయమైనా తీసుకున్నా ఫర్వాలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ బాగా ఉందంటే...అందుకు విదేశీ మారక నిల్వల మొత్తమే రుజువు. విదేశీ మారక ద్రవ్య నిల్వలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. ఒక దేశం ఎంత ధనికమైనది, ఎంత సురక్షితమైనది అని చెప్పడానికి ఈ ఫారెక్స్ రిజర్వులు కొలమానం లాంటివి. ఇవి తగ్గుతాయంటే మనం దిగుమతులను తగ్గించాలి. మన వ్యవసాయ ఉత్పత్తులను విదేశాలకు అమ్ముకోవాలి. ఇక్కడ రైతులు ధాన్యం కొనుగోళ్లు లేక దిగాలు పడుతున్నారు. అందువల్ల దేశీయంగా ఉత్పత్తి అయిన వస్తువులను వాడుదాం. అప్పుడు కూడా భారీగా ఖర్చులు తగ్గుతాయి. మోడీ ఇచ్చిన సలహాలను పాజిటివ్‌గా తీసుకుంటే మంచిదే. అయితే ఇది రాజకీయ నాయకులకు మాత్రమే హెచ్చరిక కావాలి. వారే తమ ఇంటి నుంచి సంస్కరణలు ప్రారంభించాలి. ఇకపోతే ప్రధాని మోడీ తన ప్రసంగంలో బంగారం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడానికి కారణం ఏంటంటే.. భారతీయులు ఏడాదికి సగటున కొనే పసిడి దాదాపు 700-900 టన్నులని అంచనా! దీని విలువ సుమారు రూ.13.69 లక్షల కోట్లు. 2024-25తో పోలిస్తే.. 2025-26లో మన బంగారం దిగుమతులు దాదాపు 24శాతం పెరిగాయి. భారతీయులు కొనే బంగారంలో 90 శాతానికి పైగా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నదే. అందుకు మనం భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయాల్సి వస్తోంది. కాబట్టి మోదీ చెప్పినట్లు ఏడాది పాటు బంగారం కొనకుండా ఉంటే కచ్చితంగా మన విదేశీ మారక ద్రవ్య నిల్వలపై భారం కాస్తంతైనా తగ్గుతుంది. ఇందులో ఉన్నత వర్గాల వారి కొనుగోళ్లే ఎక్కువని గుర్తించాలి. ఉన్నత వర్గాల వారు సైతం బంగారం కొనుగోళ్లు చేపట్టకుండా చూడాలి. బంగారం దిగుముతలపై ఆంక్షలు విధించాలి. దీంతో దేశీయంగా ఇళ్లల్లో మూలుగుతున్న బంగారాన్ని బయటకు తీసి ఆదాయ వనరుగా మార్చాలి. ఇవన్నీ చేయగలుగుతామని చెప్పాలి. ఇకపోతే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ అధికార పగ్గాలు చేపట్టినప్పుడు, సామాన్యుడు తన కష్టాలన్నీ తీరిపోతాయని, భవిష్యత్తు బంగారం అవుతుందని కలలుగన్నాడు. కానీ కలలు కల్లలు అయ్యాయి. వస్తూత్పత్తి పెరిగింది. దాన్యం దిగుబడులు పెరిగాయి. కానీ ధరలు అమాంతంగా అంతకు రెట్టింపు అయ్యాయి. విద్యవైద్యం ఖరీదైన వస్తువుగా మారింది. అందుకే ప్రధాని మోడీ మాటలను సానుకూలంగా తీసుకుని నిజాన్ని మాట్లాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అచ్చే దిన్ అన్న మోడీ మంచి రోజులు నిజంగా సామాన్యుడి ముంగిట నిలిచాయా అన్నది కూడా చర్చించాలి. కానీ నినాదాల హోరులో నిజాలు సమాధి అయ్యాయి. ప్రభుత్వ ప్రకటనలు చూస్తుంటే భారతదేశం వెలిగిపోతున్నట్లు కనిపిస్తున్నది. కానీ సామాన్యుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, డిజిటల్ ఇండియా విప్లవం, మేక్ ఇన్ ఇండియా అంటూ భారీ నినాదలు బయలుదేరాయి. కానీ రాజకీయ నాయకులు బలపడుతున్నారు. ప్రజలు బలహీన పడుతున్నారు. రాజకీయ నాయకులకు ఊడిగం చేసే దౌర్భాగ్యం పెరుగుతోంది. ఒక దేశంగా మనం ఎంత గర్వంగా తలెత్తుకుంటున్నామో, అదే స్థాయిలో అప్పుల భారంతో తల దించుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తున్నది. అందుకే ఖర్చులు తగ్గించుకోవడం అవసరమే. అది రాజకీయ నాయకలు నుంచి మొదలు కావాలి. మోడీ ఒక నిర్ణయం తీసుకుని పార్లమెంటులో చట్టం చేయాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు, పెన్షన్లు ఎత్తేయాలి. విదేశీ టూర్లు, విమాన ఖర్చులపై ఆంక్షలు విధించాలి. ఉచిత పథకాలను ఎత్తేయాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది. మోడీ కోరుకున్న ఖర్చుల తగ్గింపు ఆలోచన కార్యరూపం దాలుస్తుంది.

# సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దు

## రామగుండం ఎమ్మెల్యే



గోదావరిఖని: ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దని, అధికారులు అలసత్వం చేస్తే అసలు సహించబోమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ హెచ్చరించారు. గోదావరిఖని నగరంలోని 51వ డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలపై స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తెలుసుకొని ఆయన మాట్లాడారు. వార్డులో స్వయంగా పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. కాలనీలో పేరుకుపోయిన మురుగునీరు, చెత్త సమస్యలతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకుని అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులను ప్రశ్నిస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం అసలు సహించబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య యాదవ్, కార్పొరేటర్లు దూళికట్ట సతీష్, రామోజుల మహేష్, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దువ్వాడకు జగన్ షాక్



శ్రీకాకుళం, : తెలుగు రాష్ట్రాల్లో పొలిటికల్ సెలబ్రిటీ అంటే.. ముందుగా గుర్తొచ్చే పేరు దువ్వాడ శ్రీనివాస్. వైసీపీ ఎమ్మెల్సీగా ఉండి ఒక మహిళ కోసం జరిగిన కుటుంబ వివాదంతో పార్టీకి చెడ్డ పేరు వస్తుందని చెప్పి ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది. అయితే ఇది తాత్కాలికమేనని.. తిరిగి తాను వైసీపీలో యాక్టివ్ అవుతానని దువ్వాడ శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఆయన మాటల్లో జగన్మోహన్ రెడ్డి పట్ల ఫ్లేవరు, ఫేవర్ కనిపిస్తూ వచ్చింది. జగన్మోహన్ రెడ్డి సైతం మొన్న ఆ మధ్యన ఏంటి శ్రీనివాస్ అని పలకరించే సరికి పులకించుకుపోయారు దువ్వాడ. ఇక తాను అడిగిందే తరువాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి జగన్ మోహన్ రెడ్డి తిరిగి ఆహ్వానిస్తారు అని భావించారు. కానీ ఇటీవల జగన్ వద్దకు వెళ్లిన దువ్వాడకు షాక్ కొట్టే విషయాన్ని చెప్పారు అధినేత. పార్టీలో చేరిక విషయంలో తానేం చేయలేనంటూ జగన్మోహన్ రెడ్డి తేల్చి చెప్పినట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.శ్రీకాకుళం జిల్లాలో దూకుడు కలిగిన నేతగా దువ్వాడ శ్రీనివాస్ కు పేరు ఉంది. దశాబ్దాల కిందట నుంచి కాంగ్రెస్లో రాజకీయాలు నడుపుతూ వచ్చారు. కానీ ఎందుకో చట్టసభలకు మాత్రం వెళ్లలేకపోయారు. కానీ ఆ ముచ్చట తీర్చారు జగన్మోహన్ రెడ్డి. ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టడంతో శాసనమండలిలో అడుగుపెట్టారు. అయితే ప్రత్యక్ష ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఎంపీగా, ఎమ్మెల్యేగా మూడుసార్లు ఛాన్స్ ఇచ్చారు. ఒక్కసారి కూడా నెగ్గుకు రాలేకపోయారు దువ్వాడ శ్రీనివాస్. కానీ కింజరాపు ఫ్యామిలీ పై దూకుడుగా అడుగులు వేయాలంటే దువ్వాడ ఉండాల్సిందేనని చెప్పి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ప్రోత్సహించారు. కానీ వ్యక్తిగత, కుటుంబ వ్యవహారాలతో పార్టీకి చేటు తెచ్చారు.

అందుకే సస్పెన్షన్ వేటు పడింది.అయితే ప్రారంభంలో వైసిపి నేతల నుంచి ఏం హామీ వచ్చిందో తెలియదు కానీ.. ఆ పార్టీలో సీనియర్ నేతలైన ధర్మాన బ్రదర్స్ పై ఒంటికాలితో లేచారు దువ్వాడ. దానికి కాస్త కులం రంగు పులిమారు. వైసీపీలోకి వస్తే కాచుకోండి అంటూ తేల్చి చెప్పారు. అంతటితో ఆగకుండా వైసీపీ లేకపోతే ఇండిపెండెంట్ ప్యానల్స్ తో ఓడిస్తాను అంటూ శపథం కూడా చేశారు. అయితే పార్టీలోకి వస్తానని చెప్పి ఇటీవల జగన్మోహన్ రెడ్డిని దువ్వాడ శ్రీనివాస్ కలిశారట. అయితే ధర్మాన సోదరులు పావులు కాదపడంతో జగన్మోహన్ రెడ్డి నో అని చెప్పారట.

యితే మొన్నటికి మొన్న తన వెనుక నిలిచిన వైసిపి పెద్దలు సైతం ఇప్పుడు ముఖం చాటేసారట. అయితే దువ్వాడ శ్రీనివాస్ ఇటీవల రాజకీయ ప్రకటనలు చేయలేదు. మరి జగన్ నో చెప్పిన నేపథ్యంలో దువ్వాడ శ్రీనివాస్ ఎలా స్పందిస్తారో చూడాలి.

# బాలినేనికి కీలక బాధ్యతలు

ఒంగోలు,: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, డీ లిమిటేషన్ ప్రక్రియపై ఉమ్మడి జిల్లాల వారీగా కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీలలో వైసీపీ నుంచి వచ్చిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభానులకు స్థానం కల్పించారు. బాలినేని శ్రీనివాసరెడ్డికి ఉమ్మడి రాయలసీమ జిల్లాలతో పాటుగా ప్రకాశం, నెల్లూరు జిల్లాలను అప్పగించారు. ఇక సామినేని ఉదయభానుకు, నాదెండ్ల మనోహర్‌కు కలిపి కృష్ణా, గుంటూరు జిల్లాల బాధ్యతలు అప్పగించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేనలో చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కీలక బాధ్యతలు అప్పగించారు. డీ లిమిటేషన్ ప్రక్రియతో పాటుగా ఏపీలో త్వరలోనే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం జనసేన పార్టీ కమిటీలను ఏర్పాటు చేసింది. మొత్తం 11 మంది సభ్యులతో మూడు కమిటీలను ఏర్పాటు చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్.. సభ్యులకు తాజాగా జిల్లాల బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి రాయలసీమ జిల్లాలైన ఉమ్మడి అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలతో పాటుగా.. ప్రకాశం, నెల్లూరు జిల్లాల బాధ్యతలు అప్పగించింది.పవన్ కళ్యాణ్ ఆదేశాలత బాలినేని శ్రీనివాసరెడ్డి రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో పర్యటించనున్నారు. ఆయా జిల్లాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు. డీలిమిటేషన్ అంశాలపై చర్చిస్తారు. అనంతరం ఈ పర్యటన వివరాలతో సమగ్ర నివేదికను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు సమర్పించనున్నారు. అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల కోసం ఏర్పాటు చేసిన కమిటీలో బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటుగా



ఆరణి శ్రీనివాసులు, టీసీ వరుణ్‌కు స్థానం కల్పించారు. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల కోసం కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సీహెచ్ వంశీకృష్ణలతో కమిటీ ఏర్పాటైంది. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల కోసం పంతం నానాజీ, బొలిశెట్టి శ్రీనివాస్, కొటికలపూడి గోవిందరావులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఇక కృష్ణా, గుంటూరు జిల్లాల బాధ్యతలను నాదెండ్ల మనోహర్, సామినేని ఉదయభానులకు అప్పగించారు.మరోవైపు జనసేన పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు కమి టీలను ఏర్పాటు చేయనున్నారు. వచ్చే వారం కమిటీలను ప్రకటిం చనున్నట్లు జనసేన పార్టీ తెలిపింది. జనసేన పార్టీ సంస్థాగత విస్తృత నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన ప్రక్రియలో పవన కళ్యాణ్ నిమగ్నమై ఉన్నారన్న జనసేన.. పార్టీ నిర్మాణంలో భాగమైన కమిటీల ఏర్పాటు కోసం గత కొన్ని నెలలుగా పవన్ కళ్యాణ్ ముఖ్య నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. శస్త్రచికిత్స నుంచి పూర్తిస్థా యిలో ఇంకా కోలుకోకపోయినప్పటికీ.. ఆరోగ్యపరమైన ఇబ్బందులు న్నా కూడా కమిటీల ప్రకటనపై దృష్టిపెట్టారని తెలిపింది.

# తెలంగాణలో స్వీపర్‌కు 2 లక్షలు?

## ఒక్కో పోస్టుకు 800 మంది దరఖాస్తు..

హైదరాబాద్, , : డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి, సాఫ్ట్‌వేర్ ఆఫీసుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి, నెలకు ముప్పై వేల జీతం కోసం నానా తంటాలు పడే కుర్రాళ్లకు ఈ వార్త వింటే గుండె ఆగుతుందేమో. ఈ వార్త విన్న తర్వాత రాష్ట్రంలోని నిరుద్యోగులంతా రెజ్యూమ్ లో స్కిల్స్ వద్ద 'జావా, పైథాన్' తీసేసి 'స్వీపింగ్, క్లీనింగ్' అని మార్చుకునే పనిలో పడుతారు కావచ్చు. ఏ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కలలో కూడా ఊహించని ఈ వేతనాల మాయాజాలం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ ఒక స్వీపర్ జీతం నెలకు ఎంత ఉంటుంది ప్రభుత్వ రంగ సంస్థనా.. ప్రైవేట్ సెక్టారా.. రెడింటికీ తేడా ఉంటుంది.. ప్రభుత్వ రంగమే అయినా ఎంత ఉంటుంది.. మా అంటే రూ. 10వేలు, ఈ కాలంలో పది వేల పనే లేదు.. సరే.. రూ. 20 నుంచి రూ. 30 వేల వరకు ఒకే.. కానీ ఇక్కడ అంత కాదు ఏకంగా రూ. 2 లక్షలు అంటే ఆశ్చర్యపోవాల్సిందే. మన దేశంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల జీతాల కంటే కూడా ఇవి ఎక్కువగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ఇటీవల జరిగిన 16వ ఆర్థిక సంఘం రివ్యూ మీటింగ్‌లో ఈ ఆసక్తికరమైన నిజాలను వెల్లడించారుతెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లో భారీ మార్పులు వచ్చాయి. ముఖ్యంగా విద్యుత్ రంగ సంస్థలైన జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలలో వేతనాలు ఇతర శాఖల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి.

ఎవరికి ఎంత జీతం? రివ్యూ మీటింగ్‌లో వెల్లడైన వివరాల ప్రకారం.. సుమారు 20-30 ఏళ్ల సర్వీస్ ఉన్న సీనియర్ క్లాస్-4 ఉద్యోగులు (స్వీపర్లు, అటెండర్లు) నెలకు రూ. 2 లక్షల వరకు జీతం అందుకుంటున్నారు. పవర్ యుటిలిటీస్‌లో పనిచేసే చీఫ్ ఇంజినీర్ స్థాయి అధికారుల వేతనం నెలకు ఏకంగా రూ. 7 లక్షల వరకు ఉంది. జీహెచ్ఎంసీ వంటి సంస్థల్లోని రెగ్యులర్ శానిటేషన్ వర్కర్లు కూడా సుమారు రూ. 70,000 నుంచి రూ. లక్ష వరకు సంపాదిస్తున్నారు. ఇంత జీతాలకు కారణం.. ఈ శాఖలో వేతనాలు ఇంత భారీగా ఉండటానికి కొన్ని ప్రత్యేక కారణాలు ఉన్నాయి. సాధారణ ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేళ్లకోసారి పీఆర్సీ అమలు జరుగుతుంటే, విద్యుత్ శాఖలో ప్రతి నాలుగేళ్లకోసారి వేతన సవరణ జరుగుతుంది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి జరిగిన వరుస వేతన సవరణలు, డీఏ (అం) పెరుగుదలలు ఈ జీతాలను ఐఏఎస్ అధికారుల వేతనాల కంటే పైకి తీసుకెళ్లాయి. ప్రస్తుతం ఉన్న ఉద్యోగుల సగటు వయస్సు 50 ఏళ్లు ఉండటం వల్ల, సుదీర్ఘ సర్వీసులో వారికి వచ్చిన ఇంక్రిమెంట్లు జీతాలను ఈ స్థాయికి చేర్చాయి. జీతాల పెరుగుదల వల్ల రాష్ట్ర ఖజానాపై ఒత్తిడి పెరుగుతోందని సీఎస్ రామకృష్ణారావు అభిప్రాయపడ్డారు. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు నెలకు జీతాలు, పెన్షన్ల కోసం రూ. 1,500 కోట్లు ఖర్చు అయ్యేది, ప్రస్తుతం అది రూ. 6,000 కోట్లకు చేరింది. గత పదేళ్లలో రాష్ట్రం చేసిన మొత్తం రూ. 15 లక్షల కోట్ల వ్యయంలో దాదాపు రూ. 12 లక్షల కోట్లు కేవలం జీతాలు, పెన్షన్లు, అప్పుల చెల్లింపులకే ఖర్చయ్యాయి. ఇంత భారీ వేతనాలు ఉండడం వల్లే ప్రభుత్వ ఉద్యోగాలకు విపరీతమైన క్రేజ్ పెరిగింది. ఇటీవల నోటిఫికేషన్ ఇచ్చిన 563 గ్రూప్-1 పోస్టుల కోసం ఒక్కో పోస్టుకు సగటున 799 మంది అభ్యర్థులు పోటీ పడటం దీనికి నిదర్శనం.

# హైదరాబాద్ బెటర్

## వైరల్ గా మారిన బెంగళూర్ టెకీ కామెంట్స్

హైదరాబాద్, ,: సాఫ్ట్‌వేర్ హబ్‌లుగా పేరుగాంచిన హైదరాబాద్, బెంగళూరు నగరాల మధ్య పోలిక ఈనాటిది కాదు. ఐటీ కంపెనీలు, జీవన ప్రమాణాలు, వాతావరణం.. ఇలా ప్రతి విషయంలోనూ ఈ రెండు నగరాల మధ్య పోటీ ఉంటుంది. అయితే తాజాగా ట్రాఫిక్ విషయంలో ఈ రెండు నగరాల మధ్య జరిగిన ఒక ఆసక్తికర చర్చ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హైదరాబాద్ రోడ్ల మౌలిక సదుపాయాలను చూసి ఓ బెంగళూరు వ్యక్తి ఆశ్చర్యపోతూ పెట్టిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. ఆర్చీ సేన్‌గుప్తా అనే వ్యక్తి ఎక్స్ వేదికగా తన అనుభవాన్ని పంచుకుంటూ.. "నేను ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నాను.

ఇక్కడ 12 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 30 నిమిషాల్లో పూర్తి చేశానంటే నా బెంగళూరు మెదడుకు అర్థం కావడం లేదు. ఎందుకంటే బెంగళూరులో 30 నిమిషాలు అంటే కేవలం ఒక కిలోమీటరు ప్రయాణించినట్లే లెక్క. ఇక్కడి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిజంగా అద్భుతం" అంటూ రాసుకొచ్చారు.

ఈ పోస్ట్ పెట్టిన కొద్దిసేపటికే 43,000కు పైగా వ్యూస్, వందలాది కామెంట్లతో నెట్టింట జోరుగా చర్చ నడిచింది. "నేను ఆఫీసు నుండి బయలుదేరినప్పుడు 50 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 45-55 నిమిషాల్లోనే చేరుకుంటాను" అని ఒక హైదరాబాద్ యూజర్ గర్వంగా చెబితే.. "నేను బెంగళూరు నుండి హైదరాబాద్ మారినప్పుడు నా ప్రయాణ సమయం అకస్మాత్తుగా నార్మల్ అయిపోయింది" అని మరొకరు తన అనుభవాన్ని పంచుకున్నారు. 5 కిలోమీటర్లు అంటే అది చాలా పెద్ద దూరం అని నమ్మేలా బెంగళూరు ట్రాఫిక్ మనల్ని మార్చేసింది అంటూ కొందరు వాపోయారు.

బెంగళూరులో ప్రజా రవాణా, రోడ్ల ప్రణాళికపై తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అయితే అందరూ హైదరాబాద్‌ను పొగడటంతో ఏకీభవించలేదు.

"మీరు ఆదివారం ప్రయాణించి ఉంటారు, వర్షం పడినప్పుడు మా ట్రాఫిక్ చూడండి.. త్వరలోనే మేము కూడా బెంగళూరు స్థాయికి చేరుకుంటాము" అని కొందరు స్థానికులు హెచ్చరించారు.

హైదరాబా ద్‌లోని విశాలమైన రోడ్లు, వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కింద నిర్మించిన ఫ్లైఓవర్లు, మల్టీ లెవల్ గ్రేడ్ సెపరేటర్లు, అత్యంత వేగవంత మైన ఔటర్ రింగ్ రోడ్ నగర రవాణా ముఖచిత్రాన్ని మార్చేశాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి బెంగళూరు టెక్కీ చేసిన ఈ పోస్ట్ రెండు నగరాల మౌలిక సదుపాయాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని మరోసారి ఎత్తిచూపింది. హైదరాబాద్ ప్రణాళికాబద్ధంగా దూసుకుపోతుంటే, బెంగళూరు తన పాత ట్రాఫిక్ కష్టాల నుండి బయటపడటానికి ఇంకా కష్టపడుతూనే ఉంది.

# Indian Railways doubles ticketless travel fine to Rs 500; new rules from July 1



**New Delhi:** Train passengers travelling without a valid ticket will soon have to pay a higher penalty as Indian Railways has doubled the minimum fine for ticketless travel from Rs 250 to Rs 500. The revised rules, which will take effect from July 1, also introduce stricter penalties for ticket misuse, unauthorised hawking, begging and other violations on trains and railway premises. The changes are being implemented under provisions amended through the Jan Vishwas framework and are aimed at improving compliance, reducing ticket misuse and ensuring a safer and more organised travel experience for passengers.

**Ticketless travel fine doubled to Rs 500**

Under the revised rules, passengers found travelling without a valid ticket or re-using an already-used ticket will have to pay the applicable fare along with excess charges, subject to a minimum penalty of Rs 500. The current minimum penalty is Rs 250. The increase marks the first major revision in more than a decade, after the minimum fine was raised from Rs 50 to Rs 250 in 2013. Railway officials said the move is intended to discourage ticketless travel and improve compliance with railway regulations.

**Travelling on another person's ticket? Check new railway rule**

Indian Railways has also tightened rules for passengers travelling on tickets booked in another person's name. Under the revised provisions, such tickets can be forfeited and the passenger will be required to pay the applicable fare and excess charges, with a minimum liability of Rs 500. If the amount is not paid, the matter may be referred to a competent court for further action.

**Higher penalties for hawking and begging**

The new rules prescribe stricter penalties for unauthorised hawking and begging on trains and railway premises. Passengers or vendors found selling goods without permission, hawking or soliciting purchases may face penalties of up to Rs 2,000. Repeat offenders could face imprisonment of up to one year. The revised provisions also prohibit begging in railway coaches and station premises.

**Action against nuisance and intoxication**

Railways has also strengthened action against passengers who create disturbances on trains or at stations. Passengers using abusive or obscene language, interfering with railway amenities or causing inconvenience to fellow travellers may face penalties under the revised rules.Those found intoxicated and creating disturbances can be removed from trains and railway premises and may also face additional legal action.

**Other railway penalties passengers should know**

The revised provisions include several other penalties for railway offences. Men found occupying coaches, seats or berths reserved for women may face a penalty of up to Rs 2,500. Railway staff will be empowered to remove such passengers. Passengers carrying prohibited or dangerous goods on trains may face penalties of up to Rs 10,000. Unauthorised entry into railway premises may attract a penalty of Rs 500.

**What it means for passengers**

The revised rules are aimed at improving discipline and reducing ticket misuse across the railway network. For passengers, the changes could mean stricter enforcement against ticketless travel, misuse of reserved tickets and other rule violations, helping create a safer and more organised travel environment. With the new provisions set to come into effect from July 1, passengers are advised to carry valid tickets, travel only on tickets booked in their own name and follow railway regulations to avoid penalties.

# Centre bans 16 drug combinations, including aloe vera-based formulations, over safety concerns; see list




**New Delhi:** Centre Prohibits 16 Drug Combinations: The Centre has banned 16 fixed-dose drug combinations (FDCs) for human use, directing that their manufacture, sale and distribution be stopped with immediate effect.

The move follows a multi-year review by expert panels and the Drugs Technical Advisory Board (DTAB), which concluded that the combinations lacked therapeutic justification and that safer alternatives were already available. The prohibition has been issued under Section 26A of the Drugs and Cosmetics Act, 1940.

**Review Began in 2021**

According to official notifications, the combinations were examined by an Expert Committee in 2021. The panel reviewed available scientific literature, clinical evidence and data submitted by stakeholders.

Its findings were later assessed by DTAB, which referred the matter to a sub-committee for a detailed review of irrational fixed-dose combinations. Manufacturers were also invited to submit supporting data through public notices.

After completing its examination, the sub-committee submitted its report on December 28, 2024. The panel recommended a ban on the identified products, saying there was no therapeutic basis for combining the ingredients in the approved proportions.

**Questions Raised Over Certain Antibiotic Combinations**

Among the products affected is the combination of Amoxicillin and Serratiopeptidase.

The expert panel observed that available evidence did not support the concurrent use of the two ingredients and noted that the combination was not aligned with standard therapeutic guidelines. Similar concerns were raised over the formulation containing Amo xicillin, Serratiopeptidase and Lactobacillus Sporogenes.

Another combination that came under scrutiny was Dicyclomine + Paracetamol + Clidinium Bromide + Chlordiazepoxide. The review panel questioned the need to combine Dicyclomine with another anticholinergic ingredient, stating that such a combination lacked justification.

**Aloe Vera-Based Formulations Also Banned**

More than half of the prohibited products are Aloe Vera-based formulations.

These include combinations containing ingredients such as Jojoba Oil, Tea Tree Oil, Wheat Germ Oil, Olive Oil, Orange Oil and Vitamin E.

The notifications said the available scientific evidence did not establish a sound rationale for these combinations.

**Full List of Banned Combinations**

The 16 prohibited FDCs are:

Acetyl Salicylic Acid + Ethoheptazine

Aloe Vera + Jojoba Oil + Wheat Germ Oil + Tea Tree Oil

Amoxicillin + Serratiopeptidase + Lactobacillus Sporogenes

Dicyclomine + Paracetamol + Clidinium Bromide + Chlordiazepoxide

Amoxicillin + Serratiopeptidase

Aloe Extract + Allantoin + Alpha Tocopherol Acetate + D-Panthenol + Vitamin A

Aloe Extract + Vitamin E + Dimethicone + Glycerine

Aloe Vera + Jojoba Oil + Vitamin E

Aloe Vera + Orange Oil

Aloe Vera + Vitamin E + Herbal Preparation

Aloe Vera + Tea Tree Oil

Aloe Vera + Vitamin E + Tea Tree Oil

Aloe Vera + Wheat Germ Oil + Tea Tree Oil

Aloe Vera + Jojoba Oil + Olive Oil + Vitamin E

Aloe Vera + Vitamin E + Olive Oil

Aloe Vera + Olive Oil

**Immediate Effect Across India**

With the latest notifications, the manufacture, sale and distribution of all 16 combinations for human use stand prohibited across the country with immediate effect.

# Good news for passengers: Ashwini Vaishnaw launches Chhapra-Delhi Express; Bihar gets Rs 10,000 crore railway boost



**New Delhi:** Passengers travelling between Bihar and Delhi have received a major connectivity boost with the launch of the Chhapra-Delhi Express. Railway Minister Ashwini Vaishnaw has also announced a railway allocation of more than Rs 10,000 crore for Bihar, along with station redevelopment, capacity expansion and infrastructure upgrades aimed at improving rail travel across the state. The minister said railway projects worth around Rs 1.15 lakh crore are currently under way in Bihar, making it one of the biggest railway development programmes in the state. The investment is expected to improve connectivity, expand rail capacity, support station redevelopment and enhance passenger convenience across key routes in Bihar.

**Chhapra-Delhi Express launched**

In a major relief for passengers from Chhapra and nearby districts, Vaishnaw launched the Chhapra-Delhi Express on Friday. The new train provides direct connectivity between Chhapra and Delhi, offering another travel option for passengers travelling for work, education, business and personal reasons. The launch fulfils a long-pending demand from residents of the Saran region and is expected to make long-distance travel more convenient.

**Bihar gets over Rs 10,000 crore for railway development**

Speaking in Patna, Vaishnaw said Prime Minister Narendra Modi has allocated a record railway budget of more than Rs 10,000 crore for Bihar. According to the minister, the allocation is helping accelerate railway infrastructure development across the state, with multiple projects focused on improving connectivity, increasing capacity and enhancing passenger convenience. He added that railway projects worth around Rs 1.15 lakh crore are currently being implemented in Bihar.

**New Patna station with five platforms under development**

Vaishnaw also announced major infrastructure upgrades in and around Patna to increase rail capacity. A new railway station with five platforms is being developed at Hardinge Park as part of efforts to ease congestion and improve train operations in the Patna region. The minister said Fatuha, located near Patna, is also witnessing significant railway development under ongoing expansion plans.

**Bihar-made locomotives exported to Guinea**

Highlighting the success of the Make in India initiative, Vaishnaw said locomotives manufactured in Bihar are now reaching international markets. He announced that the 51st locomotive produced at the Marhowrah locomotive factory will be exported to Guinea, reflecting India's growing railway manufacturing capabilities.BJP MP Rajiv Pratap Rudy welcomed the launch of the Chhapra-Delhi Express, saying it fulfils a long-pending demand of passengers from Chhapra and the wider Saran region.

**What it means for passengers**

The latest announcements are expected to strengthen rail connectivity across Bihar through a new direct train service between Chhapra and Delhi, station redevelopment projects and capacity expansion initiatives. Passengers are also likely to benefit from improved railway infrastructure in and around Patna, smoother train operations and better connectivity across the state. With more than Rs 10,000 crore allocated for railway development and projects worth around Rs 1.15 lakh crore under way, Bihar's rail network is set for significant expansion in the coming years.

# PM Kisan 23rd Instalment Released: Check if your Rs 2,000 payment has been credited



**New Delhi:** PM Kisan 23rd Instalment Released: Prime Minister Narendra Modi has released the 23rd instalment of the 'Pradhan Mantri Kisan Samman Nidhi' scheme today, June 20, from Tarakeswar in West Bengal's Hooghly district. Under this, a total of Rs 18,880 crore is transferred to the accounts of 9.44 crore farmers.

**Rs 2,000 transfer every 4 months**

Under this scheme, eligible farmers receive Rs 6,000 annually, which is transferred to their accounts in three instalments at four-month intervals. Each instalment amounts to Rs 2,000, which farmers can use to purchase farming-related essentials such as fertilisers, seeds, pesticides, and other necessary items.

**Check payment status on the PM Kisan app**

Farmers can check the status of their payments on the PM Kisan app. This is a mobile app launched for the convenience of farmers. It is entirely digital, enabling farmers to view their payment status and application details.

**How do I check if the money has been deposited into the account?**

To find out whether you have received the Rs 2,000 instalment, you need to check the 'Beneficiary Status'. To do this, visit pmkisan.gov.in. Click on 'Beneficiary Status' in the 'Farmers Corner' section. Here, you will need to enter your mobile number or registration number.

**After that, click on 'Get Data'.**

If 'NO' appears next to e-KYC in your beneficiary status, this means your instalment will be withheld.not yet completed your e-KYC, it is essential to get it done immediately.

**What should you do if the money has not been received?**

Farmers registered under the PM Kisan Yojana are entitled to its benefits; however, if you are a registered farmer and the funds have not been credited to your account—or if you are facing any similar issue—you can contact

pmkisan-ict@gov.in. Apart from that, farmers can lodge a complaint. Details are given below

**PM Kisan Yojana: Register Complaint**

To register a complaint, you can call or email the number or address given below

Email ID: pmkisan-ict@gov.in. and pmkisan-funds@gov.inHelpline no: 011-24300606,155261

# From Infosys to TCS: Why IT stocks lost Rs 81,000 crore in mcap — and what should investors do?




**New Delhi:** The Nifty IT index witnessed a sharp sell-off on Friday, plunging 3.65 per cent as investors reacted negatively to weaker guidance and subdued demand commentary from global technology consulting giant Accenture. The decline led to a massive erosion of nearly Rs 80,900 crore in the combined market capitalisation of nine major Nifty IT companies. Infosys emerged as the biggest loser during the session. The stock fell 6.5 per cent, resulting in an estimated erosion of around Rs 30,947 crore in market value. Tata Consultancy Services (TCS), another heavyweight in the index, declined 3.06 per cent, wiping out an estimated Rs 28,465 crore from its market capitalisation. The sharp decline in these two companies alone accounted for nearly three-fourths of the total market value wiped out from the selected Nifty IT stocks. The sharp decline in these two companies alone accounted for nearly three-fourths of the total market value wiped out from the selected Nifty IT stocks.

**Infosys, TCS Lead IT Sell-Off**

Apart from Infosys and TCS, several other IT stocks also came under pressure. HCL Technologies declined 2.23 per cent, while LTIMindtree dropped 3.95 per cent. Tech Mahindra fell 2.33 per cent during the session. Among mid-cap IT names, Wipro slipped 1.28 per cent, Persistent Systems declined 2.09 per cent, Mphasis fell 2.94 per cent and Coforge dropped 1.01 per cent. The estimated market value erosion stood at around Rs 2,459 crore for Wipro, Rs 1,629 crore for Persistent Systems, Rs 1,311 crore for Mphasis and Rs 644 crore for Coforge.

Overall, the combined market value of these nine Nifty IT companies declined by about Rs 80,880 crore during the session, reflecting broad-based weakness across the sector.

**What Triggered the Sharp Fall?**

According to Shashwat Singh, Fundamental Analyst at Bajaj Broking, the sell-off in Indian IT stocks was triggered by Accenture's decision to trim its full-year revenue outlook. "The current sell-off in Indian IT stocks is a direct reflex reaction to global tech giant Accenture trimming its full-year revenue outlook.rowth guidance down to 3–4 per cent from 3–5 per cent earlier, and its core commercial guidance down to 4–5 per cent from 4–6 per cent, Accenture has effectively confirmed that clients remain highly cautious with their wallets," Singh said. He added that Indian IT companies depend heavily on the same global technology spending pipeline for discretionary projects. "Because Indian IT firms rely heavily on the same global pipeline for discretionary tech projects, this shift in Accenture's forecast serves as a macroscopic warning for the entire sector, prompting investor sell-offs," he said.

**Motilal Oswal Sees Negative Read-Through for Indian IT**

Brokerage firm Motilal Oswal Financial Services also maintained a cautious stance on the sector following Accenture's quarterly results. Accenture reported 3 per cent year-on-year constant currency revenue growth in the third quarter of FY26 at $18.7 billion. The company lowered the upper end of its FY26 constant-currency revenue.

Printed by Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, Printed at and Published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY.